ఆంధ్రభూమి వివిధ వాఙ్మయ సంచిక

ఆదివారం, 7-11-1976

శ్రీమాన్ కలంశ్రీ

"ప్రొఫెస్టు" అన్న కేక వినిపించింది. తలుపు చప్పుడుతోపాటు.

"ఇదుగో వచ్చే" అంటూ ఆత్రంగా ఒక్క అంగలో, ఊడిపోతున్నలుంగీని వడ్డుకుంటూ, పెళ్ళి తలుపు తీశాడురవి.

పోస్టుమాన్ ఒక పొడుగుపాటి కవరును అందించి వెళ్ళిపోయాడు.

ఆ కవరుని వీరసంగా అందుకుని, వ్రేళ్ళాడిపోతున్న కాళ్ళతో తిరిగి గదికి వచ్చాడు రవి.

"ఏం చిట్టినాన్నా" మళ్ళీ ఏ కథో తైనా తిరిగి వచ్చిందా?" అని హేళనగా అడిగాడు రూమ్‌మేట్ మూర్తి.

"హూం" అని బదులుగా నిట్టూర్చి, ఆ కవర్ని బల్లమీదికి విసిరేసి, పడక కుర్చీలో నడుం వాల్చాడు రవి.

"అంత బాధపడతానేమిరా ఇదే మైనా కొత్తా? నీకు మామూలేగా అయినా నిన్ను అన్నానని బాధపడకు. ఎంతటి కొమ్ములు తిరిగిన రచయితల రచనలు కూడా, మొదట్లో ఇల్లా తిరిగి వచ్చినవే అంటారు." అన్నాడుమూర్తి ఓదార్పుగా.

"ఎన్ని తిరిగి వచ్చినాకనీసంఇదైనా ప్రచురింపబడుతుందనుకున్నారా. చక్కని ఇతివృత్తాన్ని తీసుకుని ఎంతో బాగా వ్రాశానురా. నాముఖుకు నాకు ఇది ఇది ఎవరికైనా నచ్చుతుందనేనమ్మకం ఉంది, అటువంటిది ఈ కథకూడా తిరిగి వచ్చిందంటే ఏమనాలో అర్థం కావటంలేదు" అన్నాడు రవి ఎంతో బాధగా.

"ఏం అంత బాగా వ్రాశావేమిరా? వాన్నాడు మూర్తి.

"అవునురా" పోటీలో బహుమతి సిద్ధమగినంత బాగా వ్రాశాను. నీకే కావాలి చూడు." అన్నాడు రవి.

రవి తృప్తి కోసమైనా ఆ కథని చదవాలనుకున్నాడు మూర్తి. దీనికి అతనికి రవి రచనలంటే మంచి అభిప్రాయం ఉంది. కవరులోంచి కథని బయటకు తీశాడు. కాగితాలు తిరగ వేయించితే పై రెండు కాగితాలు అంటుకుపోయి ఉన్నాయి.

మూర్తి వంకే చూస్తున్న రవి. రంగుగల లేచి లేడిపిల్లలా గెంతేడు. కరవి మూర్తి చేతుల్లోంచి లాక్కుని "చూశావురా" నా అమమానం నిజమైంది." అంటూ ఆర్కిమెడీస్‌లాగా అరిచాడు.

"ఏమిట్రా అదిగ" అంటూ కంగారుగా అరిచాడు మూర్తి.

ఈ పెద్ద పత్రికలవాళ్ళు అసలు నాచంటి క్రొత్త రచయితల రచనలను చదవకైనా చదువుతారా అనే అనుమానం నాకుంటేది. అది తీర్చుకోడానికే రావాలని రెండు మూడు కాగితాలు ప్రక్కన కొంచెంగా అంటించాను. వాళ్ళు నిజంగా నాకథను చదివి ఉంటే, కనీసం పేజీకైనా తిరగవేయంటే. అతికించిన కాగితాలు ఊడిపోయి ఉండేవి. ఇప్పుడు చూడు.. కథ నేను పంపినది పంపినట్లేతిరిగివచ్చింది" అన్నాడు రవి. తీరని మాటల్లో కథ తిరిగి వచ్చినందుకు బాధకన్నా, తన శంక విమృత్తి అయినందుకుపంతోషం ఎక్కువగా కనిపిస్తోంది.

మూర్తి కథ కాగితాలని పరిశీలించి చూశాడు. రవి మాటల్లోని యథార్థం స్పష్టంగా గోచరించింది. రవిని చూస్తే అతనికి ఎంతో జాలివేసింది. బరువుగా నిట్టూర్చాడు.

కొంచెం వేలమౌనం వారిద్దరిమధ్యా పరిఢవిల్లింది. రవి కిటికీలోంచి చూస్తూ ఏదో ఆలోచిస్తున్నాడు.

మూర్తి ఆ కథానిక చదవడం మొదలుపెట్టి పదినిముషాలు కాకుండానే పూర్తి చేశాడు. అది చిన్న కథానిక. రవి చెప్పినట్లు అది నిజంగా ఎంతో బాగుంది. అది ఒక పోలీసుకూ, ఒక బడికివెళ్ళే చిన్నారి పాపకూ మధ్యగల అనుబంధానికిసంబంధించినట్టిది. దానిని ఎంతో సహజంగా స్వచ్ఛంగా వ్రాశాడు రవి. ఇతివృత్తం కాని, అందులోని శిల్పంకాని, ఏ ఉత్తమ కథకూ తీసిపోదు. రవి చెప్పినట్లు నిజంగా అది పోటీలో ప్రథమ బహుమతి పొందదానికి అర్హతకుంది. అంత మంచి కథని. పత్రికల వాళ్ళు కనీసం పరిశీలనైనా లేకంటే, అతనికి బాధ వాళ్ళంటే అసహ్యమూ కలిగాయి.

"మాదు రవీ" అంటూ మౌనాన్ని భేదించాడు మూర్తి ప్రశ్నార్థకంగా చూశాడు రవి.

"నీవు చెప్పినదంతా నిజం. ఇది నాచి మంచికథ. వాళ్ళే దీనినిచూడని మాట నిజమేకాని, చూసినా పేస్తారని నమ్మకం నాకు లేదు" అన్నాడు మూర్తి.

"ఎందుకట్రా" అని అడిగాడు రవి.

"ఈనాడు పత్రికల్లో వస్తున్నటు వంటి కథల తీరుతెన్నులు నీవు చూస్తున్నావు కదా. అబ్బాయి - అమ్మాయిల ప్రేమ గాఢలయితే చాలు-అవి ఎంత చెత్తగానున్నా ప్రచురిస్తారు." అటువంటప్పుడు ఇటువంటి కథలనువాళ్ళెందుకు వేసుకుంటారు?" అన్నాడు మూర్తి

"మంచి కథలని వ్రాయగలిగిన వారు కూడా అంతటి హీనస్థితికి ఎందుకు దిగజారిపోవాలి?" అన్నాడు రవి,

పత్రికలవాళ్ళు అటువంటి కథలనే ప్రోత్సహిస్తుంటే రానివాళ్ళు అల్లాగే వ్రాస్తారు. అదికాకపోతే నీవు అడ వాళ్ళ పేరులో కథలువ్రాయి. కథలేం కర్మ, నవలలు కూడా అచ్చువేస్తారు" అన్నాడు మూర్తి వ్యంగ్యంగా.

"రామ...రామ... మారు పేరుతో వ్రాసుకోవలసిన ఖర్మమేమిటి? ఆడ వాళ్ళు వ్రాయలేరు కనుకనా?" అన్నాడు రవి.

"ఒరేయి రవీ... నువ్వు వట్టి అమాయకుడివిరా. అందువల్లనే పైకిరాలేక పోతున్నావు. ఆడవారు వ్రాయలేరనీ వ్రాయడంలేదనీ నేను అనడం లేదు. కాని ఆడవారి పేరుతో ఏచెత్తవ్రాసినా చెల్లిపోతోంది. అందుకనే ఎంతోమంది మగపేరులుకూడా కార్యాల పేర్లతోనో. ఊహాసుందరుల పేర్లతోనో రచనలు చేస్తున్నారు. నువ్వుకూడా బ్రహ్మచారివి కనుక, ఒక ఊహాసుందరిని సృష్టించుకొని ఆమె పేరుతో రచనలు చేయి. అవి త్వరలో ప్రచురింపబడక పోతే నాకుహారుపేరు పెట్టు"అన్నాడు మూర్తి.

"నా కథలు పడకపోతే నీదా పోయింది కాని, నేనుమాత్రం అటు వంటి నీచానికి ఒడికట్టలేమి" అన్నాడు రవి ఆవేశంగా.

"నాయనా ఆశయవాది, ఆశవాది గానే మిగిలిపోతావుఈకాలంలో. లోకం పోకడ గమనించి మసలుకోవాలి. పోనీ నేనొక సలహా చెప్తాను విను" అన్నాడు మూర్తి.

"ఏమిటది?" అన్నాడు రవి.

"మన ఊళ్ళో 'కలంశ్రీ' గారున్నారు తెలుసుకదా!"

"అవును. ఆయన తెలీంది ఎవరికి? ఆయన అమిత ప్రఖ్యాతిగన్న మహా రచయిత.

ఆగన... ఆయన రచనల్ని ప్రచురించని పత్రికలులేవు. ఆయనవ్రాయని విషయాలు లేవు.

"అవును... కథలు, నవలలు, నాటికలు, నాటకాలు, గేయాలు, పద్యాలు, వ్యాసాలు ఒకటేమిటి అన్నీ ఆయన వ్రాస్తారు."

"ఆయన వ్రాసేటీ ఒక విషయమే కాదు,అశ్వఘోషుడి దగ్గరనుంచి అటుబాంబు వరకు, వరాహమిహిరుడి దగ్గర్నుంచి వరాహగిరి వరకు, ఒకటేమిటి ఊహా కల్పనల దగ్గర్నుంచి జాతీయ విషయాల వరకు అన్నీ వ్రాస్తారు- అన్నిరకాల వ్రక్రియలూ చేస్తారు.

"అందుకే ఆయనని చూస్తే సరస్వతీ దేవి అవతారమనిపిస్తుంటే నాకు. ఆ మహానుభావుడికి ఇన్ని వ్రాయడానికి అసలు తీరిక ఎక్కడ ఉంటుందని!"

"అదే నాకూ అర్థంకాదు. ఆయన కేవలం రచయితే అయితే, బ్రహ్మాండంగా సరిపెట్టుకోవచ్చు. ఆయనకి అనేక సంస్థలతో ప్రముఖమైన సంబంధం ఉందాయ. రాజకీయ వాయకుల దగ్గర నుంచి, నాటక సమాజాలవారి వరకు అందరూ ఆయనసహాయం కోరేవారే. అనేక కార్మిక సంఘాలకుఆయన అధ్యక్షుడు కూడా. ఏ మీటింగులో చూసినా ఆయన కనిపించి తీరవలసిందే. ఇన్ని వ్యాపకాలు ఉన్న మనిషి ఇన్ని రచనలు చేయగలుగుతున్నాడంటే, నీవన్నట్లు ఆయన సరస్వతీదేవి అవతారమనే అనుకోవాలి. మహానుభావుడికి నిజంగా చేయెత్తి దండం పెట్టవచ్చు" అన్నాడు మూర్తి.

"అ... అది సరే... అసలు సంగతి వదిలేసి మనం ఏదో చర్చలో పడ్డాం. నీవేదో చెప్పబోయావు" అన్నాడు రవి

మూర్తి వాక్ప్రవాహానికి అడ్డుకట్ట వేస్తూ.

"అదే చెప్పబోస్తున్నాను. అటువంటి మహావ్యక్తి మనకళ్ళో ఉన్నందుకు మనం ఎంతో సంతోషపడాలి. ఆయన ఉనికిని మనం ఉపయోగించుకోవాలి" అన్నాడు మూర్తి.

"అంటే?" అన్నాడు రవి.

"నీవు ఆయన దగ్గరకి నీ రచనలని తీసుకొనివెళ్ళు. వాటిని చదివి ఆయన అభిప్రాయం తెలుపమని, తగు సూచనలు చేయమని అభ్యర్థించు. చేయి తిరిగిన రచయిత కనుక ఆయన నీకు నిర్మాణాత్మకమైన సూచనలు చేయవచ్చు. నీ రచనలు ఆయనకి అంతగా నచ్చాయంటే ఆయన పత్రికల వారికి నీ రచనల గురించి రికమెండ్ చేయవచ్చు. ఆయనవంటివారు ఒక్కమాట చెప్తే చాలు, వాళ్ళు కళ్ళు కడ్డుకుని వేసుకుంటారు" అన్నాడు మూర్తి.

"అది సరే...నీవు చెప్పింది బాగానే ఉందిరాని, అసలు ఆయన నా ముఖమైనా చూస్తారా? నేను వ్యాపకాలున్న

(మిగతా 4వ పేజీలో)

"హరివిల్లూ-తెలుగిల్లూ"

—తిరుమల శ్రీనివాసాచార్యులు

పేరుపరంగు లేకలాగా
పేర్చుకుంది హరివిల్లు
మూడు జోడు లోర్కుతీరాగా
చెలిగింది తెలుగిల్లు.

కర్పూరపు వన్నెపం
కాకివాడ చేపించి
కరీంనగర్ కారిపాకలో
కవితను పిసిపించింది.....

పొంగిపోయి నుంజేరా
తుంగభద్రతలో అడింది
గోదావరి ఈ ఇద్దరిలో
గొంతు కలిపి పాడింది.....

గోంగూరకూ పుంటికూరలూ
గుండే చేసూ ఒకటేలే
అకరాల మార్పే కాని
అంతరంగ మొకటేలే.....

గంగ పాడువంతరాలం
కలిసిమెలిసి ఉందాలి
దివాకరుడు వెలిగేదాకా
తెలుగు వెలుగుతుండాలి.....

నమ్మలేని కథ

అనగనగా ఒక పూళ్ళో ముగ్గురు అన్నదమ్ములున్నారు. వాళ్ళు ఓ రోజు వేటకి వెళ్ళారు. ఎన్నో జంతువుల్ని వేటాడారు. అలసిపోయి. వంట చేసుకొందామనుకుంటే ఎవరి దగ్గరా అగ్గిపెట్టెలేదు.

అప్పుడు తమ్ముడిని పెట్టు ఎక్కి మంట ఎక్కడైనా కనిపిస్తుందేమో చూడమన్నారు. తమ్ముడు పెట్టు ఎక్కి చూస్తే దూరంగా మంట కనిపించింది.

నిప్పు పట్టుకురావడానికి పెద్ద అన్నగారు బయలుదేరి అక్కడికి వెళ్ళి చూస్తే అక్కడ మునలాయన చలి కాచుకుంటూ కూచున్నాడు. "తాత, మేము వంట చేసుకోవడానికి కొంచెం నిప్పు కావాలి. ఇవ్వవా" అని అడిగారు.

"నేను నమ్మలేనటువంటి కథ ఏదైనా చెప్పు అప్పుడు నీకు నిప్పు యిస్తాను. అన్నాడు ఆ ముసలాడు. తడుకు అలాంటి కథలేవీ తెలియవు అని చెప్పడంతో ఆ ముసలాడు నిప్పు ఇవ్వడు పొమ్మన్నాడు.

అన్నగారు ఉత్తిచేతులతో తిరిగి రావడంతో రెండవ తమ్ముడు బయలుదేరి వెళ్ళాడు.

కాని ముసలాడికి నమ్మశక్యం కాని కథ చెప్పలేక రెండో తమ్ముడుకూడా పట్టి చేతులతో తిరిగి వచ్చాడు.

అప్పుడు ఆఖరి తమ్ముడు బయలుదేరి ఆ ముసలాడి దగ్గరకు వెళ్ళాడు నమ్మశక్యంలాని కథ చెబితే నిప్పు యిస్తానన్నాడు ముసలాడు.

దానిలో చిన్న తమ్ముడు ఏ కథ చెప్పడం మొదలు పెట్టాడు! "మేము ఓ రోజు వేటకి వెళ్ళాం. అది ఎంతో చప్పుడు చేసిన పెద్దపై ఆకాశమంత ఎత్తు అయింది. నేను ఆ చెట్టు చిటారు కొమ్మకి ఎక్కాను. ఇంతలో పున్నమ్మట్టుండి అచెట్టు మాయమై పోయింది. ఇంత ఆకాశంలో చేయాల్సిందేమీ లేకపోవడంతో నేను కిందకు దిగడం ప్రారంభించాను. అబ్బ! ఎంతదూరం అనుకున్నావో? కిందకి చూస్తే ఒక రైతు కళ్ళంలో ధాన్యం కొలుస్తున్నాడు. అగస్తి ఎరకలతో తాడు అల్లి నెమ్మదిగా కిందకు జారడం ప్రారంభించాను. కాని అతడు పొడుగు సరిపోలేదు. అప్పుడు ఏం చేయాలో పాలుపోక. ఏ పైకి తే అయిందని కళ్ళు మూసుకొని కిందకు దూకేశాను. బురదలో పీకకరకూ కూరుకుపోయాను. నా తలమ చూసి ఓ కాకి గూడుకట్టడం ప్రారంభించింది. తెలివిగా దానికాళ్ళు దొరక బుచ్చుకున్నాను. పదిత్రంగా కాళ్ళు నా చేతిలోనే వుండి పోయాయి. అది మాత్రం ఎగిరి పోయింది. ఇంతలో ఇటుగా వెళుతున్న నిప్పు చూశాను. నీ కాళ్ళు గట్టిగా పట్టుకున్నాను. నువ్వు నన్ను బురదలోంచి లాగావు" అని కథ ముగించాడు.

"నేనా! నేను నిప్పు ఏప్పుడు లాగాను బయటికి" అని ముసలాడు ఆశ్చర్యంగా అడిగాడు. అదదీసంగతి. నువ్వు నమ్మలేదుకదా, నేనే నిప్పు ఇలా పడేయ నే వెళ్ళాలో" అన్నాడు ఆఖరి తమ్ముడు.

ఆ ముసలాడు మారు మాట్లాడకుండా నిప్పు యిచ్చి పంపించాడు.

శ్రీ మద్రామాయణ మధురస నిష్యందిని-6

"ప్రాచేతస హృదయము

శ్రీ మద్రామాయణము "సి మస్త సద్గుణంగాని శిష్టి" - "లోకాస్త సిద్ధాంతనిలోకిష్టి" - "అనోకప్రాణ సిద్ధిష్టి" - "శత్రుసంహృణు రామః" - "అజేతా హ్యాయ శత్రుణాం" - "మధు మదిష్యే"-"మధు జయిష్యే" మధ్యగు పరశ్శతకోటి పర్యంత జగాళంబిందలి యరియే గాక ఆవరణ రీత్యా అదర మున్న ఇట్టిన "పరత" అంటి - "నా వృదీతుటంతే కావ్య"మ్యను ఆర్యోక్తికి ప్రకమ లక్ష్యమగా కాంత దర్శులైన అదిమ కవిశేఖరులు ప్రకటించిన రత్న గర్భ, ఆ రామాయణ శతకోటి ప్రవంత్సర చిరంజీవి అయినటి. ఆనేకు హామాలల మాలాల గానాలయిరంతర కీర్తి పియమగుటయే. దానియౌచిత్య పారంపర్యమునకు తార్కాణము. ప్రపంచ సాహిత్యమున ప్రాచ్య పాశ్చాత్యులిరువురు ప్రశంసా పాత్రమైన గ్రంథ రాజమది యొక్కటియే యగుట దాని వైశిష్ట్యమునకు ప్రబల నిదర్శనము. అట్టి కావ్యమునకు కాలగతి వలన సంక్రమించిన ప్రతికూల పరిస్థితి గర్భిత పరిహాస వచన వ్యాఘాత పరంపరల వలన "పిచ్చి పంజీవ పిటికా తాపిచ్చోజీవ యిమ్మతి" యన వగల పరిస్థితి గలుగుచుండు ప్రతుల్ల దాదాపు మైనది. పరోక్షముగా సువరులకనే యగును.

ఈ కావ్యమున స్థూలదృష్టికి గోచరించుకథ గాక, త్రికాలాతీతమై నలు త్రేయస్కరమగునది, సామాన్య మానవ వ్యాప్తుని తీరుమున కువయోగించు ప్రయోజనము, పర్యాలమేదేవ ప్రతిపాదింపబడెనా యని పరిశీలించి, పునః పరిశీలన జేయవలసి వచ్చుట పరమాదరణీయకరమై ప్రత్యేక వలన పరిశుద్ధి హేతువగుటచే హర్షమోదాను సంధాయక మగును గదా!

"సత్యమేకం పరంబ్రహ్మ పత్నీ
పర్యః ప్రతిష్ఠితః
సత్యమే వాక్కమోవేదాః సత్యేనైవ
స్థితే పరః"

యను వేద వచనము సత్యమబ్బ్రహ్మగా నని చెప్పబడ్డుచున్నది.

"బ్రహ్మహత్యా పరం స్థేయం
ఆదీతస్య విశాశనం"
"పుంసంతే తే ప్రపుం పాపా

యేపరత్యాత్మ కారణార్" అను వచనములను పరిగణించి చెప్పుకుంటుటను పాపముగా పరిగణింపబడి. ఇట్టి మహా వ్యాత్మ ప్రమాణములు గమనించిన తర్వాతను - ఆ కావ్యమునుయొక్క భావ పటిమ, అర్థవగతి, అనుపమ పరిహాస భావనము లగుచుండ, అర్థ గ్రంథ-భారత సంస్కృతులకు గల మాత అట్టుంచ నిలు - జాతియొక్క నైతిక విలువలకు అపహాస హాస్యమగుచుండ నిమ్మకు పరిత్రాణిల్లారకుండివలవగనా!

శర్దాది దోషములు, లేక ప్రమాదములు, ప్రతీ గ్రంథములవ్వడో కొలగింపుగాక. గ్రంథ ప్రతిపాదిత విషయమున, అనావశ్యకము, అగ్రామ్యము, అప్రాశస్త్యము, అపరంగతము, అసత్యము, అవత్యము, గలదాయని పేర్కొనించి. "నావ్యవంధా విద్యతే అయనాయ" యని మన మనోర్భుతమంగళకరించినగదా "పుంసాంమోహవరూపాయ పుణ్యశ్లోకాయ మంగళమ్" అనియు, "వందేవాల్మీకి కోకిలమ్" అని యు "రామాయణ మహామాలారత్నమ్ వందే అనిలాత్మజమ్" అని మమ్యాట బల్కి, నమస్కరింపదగును.

తులసీ వృక్షమును గృహోపవనమున మంచి పెంచి, పిపరీ గుణము మనమెరింపవలసి. కేవల పూజాపుస్కారముల యందు శ్రద్ధకు ప్రాధాన్యత గల్పించినందున నేర్పడ్డగలదా.

పి.వి.ఆర్. రావు

కావ్యముయొక్క ప్రేమాస్పదత్వము. కవి యొక్క మనోధర్మత్వము. గ్రహించి, అవలంబన కేవలపూజా మాత్ర పరమ్మ కొంచెయిలు పట్టి అట్టిదే గలిగింపలదనియు. వాల్మీకి మెడగాడి "కృతజ్ఞ" గౌరవము నిచ్చు యోగ్యమనియు, కావ్యార్థయోగ్యత. అవలంబనవలన గలిగి సామాజిగౌరవము మహోన్నతమనియు నమ్మదయులంగీకరింతురు.

పైదిక రహస్యార్థ ప్రతికలైన వచిత్రతావలనకు, మలకలైలలో వాస్తవార్థము జారిపోలేక కుక్షింభరితమగు అక్కడగా తర్కవితర్కములు తీక్ష్ణపరిగమన కృతిని విద్యాంసులయొక్క అక్కడ, రంగ్రాన్వేషులై, పరిశీలించి పరాయణులై, వ్యాఖ్యాతలు గల్పించ సాహసించిన "సాహిత్యాత్మకారు"ల యొక్కయు, పరభావజులై, పరిహాస ప్రస్తావనలకేయ సాహసించిన "తత్వాత్మాత్మప్రేర్తుల యొక్కయు" స్వీకరణ సంకర్షితా ప్రాధాన్యమహా చర్యలు జరుగుచుగలిగినవి. గానున రామాయణ మహోన్నతమునకత్యంత పరిశీలన గలగుట యుక్తమైనది. "నహిలోకాత్మకస్య కశ్చిత్ దుర్గతం తాతగచ్ఛతి" యని గీతలో పలుకిన అశయ ప్రకారం పరిశీలన చేయుటగలదగు!

కావ్యకర్త జీవనచరిత్రలో సత్యమను అనుమ, అల్పాపరంపరమునకు మార్గము కావ్యముయొక్క ప్రేమాస్పదత్వము. కవి యొక్క మనోధర్మత్వము. గ్రహించి, అవలంబన కేవలపూజా మాత్ర పరమ్మ కొంచెయిలు పట్టి అట్టిదే గలిగింపలదనియు. వాల్మీకి మెడగాడి "కృతజ్ఞ" గౌరవము నిచ్చు యోగ్యమనియు, కావ్యార్థయోగ్యత. అవలంబనవలన గలిగి సామాజిగౌరవము మహోన్నతమనియు నమ్మదయులంగీకరింతురు.

పైదిక రహస్యార్థ ప్రతికలైన వచిత్రతావలనకు, మలకలైలలో వాస్తవార్థము జారిపోలేక కుక్షింభరితమగు అక్కడగా తర్కవితర్కములు తీక్ష్ణపరిగమన కృతిని విద్యాంసులయొక్క అక్కడ, రంగ్రాన్వేషులై, పరిశీలించి పరాయణులై, వ్యాఖ్యాతలు గల్పించ సాహసించిన "సాహిత్యాత్మకారు"ల యొక్కయు, పరభావజులై, పరిహాస ప్రస్తావనలకేయ సాహసించిన "తత్వాత్మాత్మప్రేర్తుల యొక్కయు" స్వీకరణ సంకర్షితా ప్రాధాన్యమహా చర్యలు జరుగుచుగలిగినవి. గానున రామాయణ మహోన్నతమునకత్యంత పరిశీలన గలగుట యుక్తమైనది. అట్టిదే ఇదేదేశ ప్రజలకు నివరణ గావించియున్నారు. రామాయణమును (భారతభాగవతాలతోను) పద్యాప్రారంభము. కథ పదునుగా పాడుట, లాలిపాడుట, పదోవృద్ధులు, జ్ఞానవృద్ధులు. అనేక మంది ఇప్పటికీ పాడుకొనుచున్నారు. పరమ పవిత్రమైన కావ్యమనుగా - పరమ పరమార్థమైన నవవయస్కులుగాను. వారు దర్శించిన ప్రత్యక్షములు "కావ్యం యిత్యేవ్రత్యక్షే శ్రీ పేతర పితయోగ్యమును నాలవారి లోకిక్షి నిచు లక్ష్యమై, శ్రేయస్కరమును నుగ అనగా దరిద్రమునగాని, మృత్యువునగాని పరిహరించుకొనుటకే) ఉద్దేశింపబడియుండగా - కథకో అపక్రమములు అనార్యయు క్రమములైన వస్తువు దాదాది విషయములు తర్కించి, తర్కించి తరింపజూచినకొలది అప్రధానగా కయింపనాయని ఆలోచింపదగు పరిస్థితి ఏర్పడినది.

శ్రీ మద్రామాయణ కథాప్రారంభమునే వక్తయు (కథకుడును) శ్రోతయు-ఋషులకు జ్ఞానదాతయగు నారదుడును. మృత్యుకుడికి లేదిన తోయు-పరిణామమును-ఏ నవ శ్రేయోమార్గం మనవుకే. వారిమధుకు తర్కించిన విద్యయు ఉత్తమ మానవుని పరిశీలనయే.

"ఇహలో దుష్టశ్రేష్ఠ యేత్యయా
కీర్తిశాసనః
మనోకే నక్షత్రమ్యాహం రు ద్ధ్వా
శ్రేయస్త్ర ప్రాయణాలయే"

అని నారదుడు ప్రస్తావించినది ఉత్తమ గుణయుక్తుడైన మనుజుకర.

"మనుజో మనుజ వ్యాధ్రో కామా దర్థాన్ విముక్తతే"

యని వారదుడు కైకలోనను మాటలు

(మిగతా 4వ పేజీలో)

సన్నకారు రైతులు - ఆర్థికకార్యక్రమం

— హరిశ్చంద్ర ప్రసాద్ ఎమ్.ఎ.

సన్నకారు రైతులు నిర్వచనం

పట్టణాల్లో పరిమిత ఆదాయం గల మధ్య తరగతి ప్రజానీకం వలనే గ్రామీణప్రాంతాల్లో స్వల్ప ఆదాయం గల సన్నకారు రైతులు మనకు కనబడతారు. మధ్య తరగతి ప్రజానీకం రైతులైనా, కార్మికులయినా, ఉద్యోగులయినా వారి సమస్య లొక్కటే. వారి దృక్పథం ఆచార వ్యవహారములకు సంబంధించినంతవరకు ఒక్కటే. మధ్యతరగతి కుటుంబాల్లో ఆవుపాలు కొంగిచూసే ఆ మంచరోగం వీరి బ్రతుకుల్లో కనిపిస్తుంటాంది. సన్నకారు రైతులను నిర్వచించ వలసినంటే అటు వీరు రైతులుకారు. పూలీలుకారు నగరాల్లో ఉద్యోగాలు చేసుకొని బ్రతకే వారాలు జనాభాకంటె వీరి సంఖ్య అధికాధికం.

సన్నకారు రైతులు జీవనాధారం

సన్నకారు రైతులకు కొద్దోగొప్పో భూమి ఉంటుంది. ఆ కాస్త భూమి ఉండబట్టే వీరిని సన్నకారు రైతులు అంటున్నాం. లేకపోతే వీరు ఇంచుమించుగా కూలీలు జీవితాలోనివారే. వారి ముఖ్య జీవనాధారం వ్యవసాయం దీనికి సంబంధించిన అనుబంధ సమలు పెట్ట ప్రాంతాల్లో దివిపించే ఈ సన్నకారు రైతుల జీవనాధారం వ్యవసాయ మునకుసంబంధించిన అనుబంధసంస్థలే

Agriculture is a subsidiary in Mon-soon.

అన్నట్టు వీరికివారాలు వర్షాకాలంలో కురిసే వాన చినుకులైపోతాయి. వాన చినుకులే వీరి జీవితాలు. వీరి పాడుపల సౌకర్యం ఉన్న ప్రాంతాలలో కొంత వరకు పరవాలేదు. వీరి పరిస్థితి.

సన్నకారు రైతులు ఆచార వ్యవహారాలు

సన్నకారు రైతులకు వంశపారంపర్యంగా వచ్చే కొన్నివంప్రదాయాలు ఉంటాయి. సాధారణ జీవనంలో వచ్చే మార్పులకు ఈ తరగతి ప్రజానీకం తలవగ్గదు. వీరికితోడు మూఢ నమ్మకాల సంకెళ్ళలో వీరు చిక్కుకొని పోతారు. ఇంటి బయటి ఇష్టులు, గ్రహణాలకులుచేయించటం, అనవసరమైన మొక్కుబడులు తీయించటం, జాతర ఇతర పండుగ పబ్బాలకు అమితంగా ఖర్చుపెట్టటం వీరిసంప్రదాయంయాల్లో ముఖ్యమైనవి. పెళ్ళిళ్ళు ఇతర శుభ కార్యాలకు, మతానుగుణంగా కులానుసారంగా ఆచాయ వ్యయాలను బేరీజు వేసుకోకుండా ఖర్చు చేసరాటు, మతం పట్టులో పడి. అంతా దైవ నిర్ణయం అనే ధోరణి వీరిలో ఎక్కువగా కనిపిస్తుంది. కష్టించి పనిచేసినా నిర్మాణాత్మకమైన దృష్టి కనిపించదు.

సన్నకారు రైతులు అలవాట్లు

సన్నకారు రైతులు నూటికి నూరైనవంటి మద్యపానం చేస్తుంటారు. అంగడి సరుకులు కలిసి ఇటు మద్యపానం అటు ధూమపానంచేస్తూ తమకు మనకు అశ్వర్యాన్ని కలిగిస్తుంటాయి. జూదంలాంటి వ్యసనాలకు లోనవుతారు. బ్రాకెట్ (తెలంగాణాలో మట్కా) ఈ మధ్య వీరి ముఖ్య జూదంగా కనిపిస్తున్నది. వీరామ పనుయాల్లో వీరు విలాసంగా కనిపిస్తుంటారు సినిమాలు ఎక్కువగా చూస్తారు. ఇటు కూలీ జీవనకంటే అధికంగాను అటు జమీందారులకు వారితోను సమానంగా ఉండాలని వీరు అమితంగా, వ్యయాన ఖర్చు చేస్తుంటారు.

సన్నకారు రైతులు పెట్టి చాకిరి

అప్పుగా ఖర్చుపెట్టిన కారణంగా పొలంమీద తగు గ్రర్థ తీసుకొని కాలక్రమాంతరాలవల్లనూ, వీరి వైపరీత్యాల వల్లనూ, సన్నకారు రైతులు కూలీలుగా మారిపోతారు. కొంతమంది ఇట్టి విపత్కర పరిస్థితులలో పలసబోతుంటారు మరి కొంత మంది పెద్దమందుల దగ్గర 'పాలేరు' జీవనంగా కుదురుతుంటారు. అదను చూసుకొని మోసాలు కోపిడీ చేస్తుంటారు. ఇదే పెట్టి చాకిరిగా మారిపోయింది. ఇది నిమ్న జాతులలో ఎక్కువగా కనబడుతుంది. పెట్టి బాకిరి కలంరహస్యాల్లో వారే కాకుండా వారి వంశానంతూడ చిక్కుకొనిపోయి అది వంశపారంపర్య సంప్రదాయమైపోయింది.

సన్నకారు రైతులు వడ్డీ వ్యాపారస్థులు

నిధులు లేకపోవడం వల్లనో పండలు సరిగా పండకపోవడం వల్లనో పనులు లేకపోవడం వల్లనో వీరు జీవనాన్ని సాగించలేక, అప్పులు, ఇబ్బందులు పెడుతుంటారు. పాలా మిక సరకులమ్మకాలు ఈ సన్నకారు రైతులకు వడ్డీకి తెచ్చుకోవటమే ఇబ్బందులు. ఇతర వీరయాలు తెలియవు. వీరి అమాయకత్వమును తమ రాగా తీసికొని, వడ్డీ వ్యాపారస్థులు వీరిని పోగుపడుతుంటారు. ఉంచటానికి ఇబ్బందులేని సన్నకారు రైతులు వడ్డీ రాలకు వలపడాలు, రికార్డులు లాగా, రాళ్ళు కొట్టా ప్రకటిస్తుంటారు. వీరి అమాయకత్వమునకుతోడు మూఢనమ్మకాలు వీరిని కక్షిత్వ విముఖులుగా చేస్తుంటాయి.

సన్నకారు రైతులు మూఢనమ్మకాలు

వంశపారంపర్యంగా వచ్చే మూఢ నమ్మకాల వల్ల, వీరు పులోని వ్యక్తి సాధించలేకపోతున్నారు. కుటుంబ నియంత్రణ. విలాసాన్ని వ్యతిరేకించిన వారిలో సన్నకారు రైతులుకూడ ఉన్నారు. అధిక సంతానంతో బాధపడే వీరిని చూస్తే దయనీయంగా ఉంటుంది. ఆహార పుష్టి లేనట్లు కూడ పురాతన పద్ధతులలోనే ఉంటాయి పైన్న పొరలన్నిటి నిరిమాగించుకోవ వారికి విముఖులుకూ వుంటారు. కలిగి

(మిగతా 4వ పేజీలో)

చర్మ వ్యాధులకు
MEDIMIX
మెడిమిక్స్
ఆయుర్వేద
టాయిలెట్ సబ్బు
• తామర • చెమటకాయలు
• పీట • మొటిమలు
• మంగలిగజ్జి • తెల్లపొడ
• దాకలిగజ్జి • నల్లపొడ
మెడిమిక్స్ ఆయుర్వేదిక టాయిలెట్ సబ్బు కూడా చర్మసౌందర్యానికి తోడ్పడుతుంది.
SUBHODAYA
CHOLAYIL PHARMACEUTICALS
PALAYAKARA STREET, MADRAS-600 022.
ప్రభాకర్ ఏజన్సీస్
బ్రాడ్వే స్ట్రీట్, విజయవాడ-1
ఫోను నెం. 74626

లాసా
ఫ్లవర్ టీ
లంసా
చాకొలెట్ టీ
LAMSA
TEA
మీకు తెలిసిన ప్రయత్నించి చూడండి
మీరు మళ్ళీ మళ్ళీ వాడేస్తారు
నీలగిరి టీ ఎంపోరియం
మాదంబాడా మార్కెట్, హైదరాబాద్



ఆంధ్రప్రదేశ్‌కు డిస్ట్రిబ్యూటర్లు: అరిహంత ఎంటర్‌ప్రైజెస్, విజయవాడ-1
ఫోను నెం. 74648

స్తంభాద్రి నృసింహస్వామి దేవాలయం

"ధర్మో రక్షతి రక్షితః"

ఆధునిక యాంత్రిక యుగంలో మానవుడికి ఆధ్యాత్మికతావిచేతన అంతరంతరమూ అంతరించిపోతున్నది. ఐహిక జీవితానికి రక్షిస్తే, ఆముష్మిక జీవితానికి ముక్తిస్తే ప్రసాదించే పేరుపున్నట్టి పుణ్యక్షేత్రాలు, దేవాలయాలు మన రాష్ట్రంలో అనంతంగా వున్నాయి వానిని దర్శించి, ప్రశాంత జీవితాన్నందుకోవాలనే జిజ్ఞాస జీవనలో అడుగడుగునా కలిగి పోతున్నది. పరిణతంగా అంగరంగ వైభవంగా వర్ధిల్లవలసిన దేవాలయాలు అనేకం నేడు జీర్ణావస్థలో నామమాత్రావశిష్టమై దయనీయంగా వున్నాయి, అట్టివానిలో అతి ప్రాచీనమైనస్తంభాద్రి నృసింహస్వామి క్షేత్రం ఒకటనటంలో అతిశయోక్తి లేదు. ఇట్టి దానిని వెలుగులోనికి తెచ్చి, తొట్టిలి వైభవాన్ని నంతరించుకొనేలా వదాన్యుల హృదయాల్లో భక్తిభావాన్ని ప్రోదిచెయ్యడమే యీ చిన్న వ్యాసానికి లక్ష్యం.

యావద్భారత ప్రశస్తి వహించిన నారసింహ క్షేత్రాలు ఇరువదిమైదుగా వైష్ణవ పురాణాలు వక్కాణిస్తున్నాయి. అట్టి ప్రసిద్ధమైనవాటిలో నేడు బమ్మంగా శ్యామశ్యామమవుతూ, నారు స్తంభాద్రిగా మన్నుబడిపోయిన ఈ పట్టణంలోని శ్రీ నారసింహ క్షేత్రం మున్నెన్నదగినది. ఇది ఆనాడు స్తంభావలంగా పిలువబడి భక్తులకు ముంగాంగు బంగారంగా వుండేది. 15వ శతాబ్దపు ప్రసిద్ధకవైన హరిభట్టు తన వరహా పురాణ పీఠికలో యీ స్థానిక క్షేత్ర మహాత్మ్యాన్నుటంకిస్తూ "దానిల్లైనే పీట బ్రహ్మోద భక్తి విగ్రాజీకొండ నృసింహాభ్యర్థపాణి" అని పీఠికలో సర్వక్షేత్రకిరీటంగా వర్ణించడాన్ని బట్టి అప్పటికే యిది దివ్యైకవ విరాజమానమై వుండేదని గోచరిస్తుంది.

సాధారణంగా దివ్యక్షేత్రాలలో తగవమ్మాట్టులు కొన్ని స్వయంభువులుగా కొన్ని మహర్షి ప్రతిష్ఠితాలుగా విజ్ఞులు చెప్పుతారు. ఇచ్చట నేంచేసిన నారసింహస్వామి స్వయం వ్యక్తము. నృసింహ రూపాన కొండలోని గుహలో స్వామి సాక్షాత్కరించటంచేత కలియుగారంభదశలో స్తంభాద్రి నృసింహస్వామిని ఋష్యాదులు పూజించినట్లు కీనినే భరద్వాజాశ్రమమనే పేరుతో గూడ సంభావించినట్లు ఐతిహ్యం చెబుతోంది.

పెద్దల నోటగల మరో శ్లోకంగూడ ఈక్షేత్ర పురాణ పౌరాణ్యాన్నీపితంగా విశ్లేషించి చెబుతోంది.

"కృతేతుసాల గ్రామాద్రిః త్రేతాయాం నృహరేర్గిరిః
ద్వాపరే స్తంభశిఖరీ కలౌపేత క్రిమిః పరైః"

—తీన్నిబట్టి ఈ క్షేత్రానికి కృతయుగంలో సాలగ్రామాద్రియనీ, త్రేతాయుగంలో నృహరేర్గిరియని, ద్వాపర యుగంలో స్తంభ శిఖరియని, కలియుగాన పై మూడు పేర్లలోను వ్యవహరింపబడేదని విదితమవుతుంది. స్వామి వారి పేరునుబట్టే పట్టణానికి గూడ స్తంభగిరి లేక స్తంభాద్రి అని వచ్చి వుంటుందనతంలో సందేహంలేదు. యాదగిరి, వేదగిరి, స్తంభగిరి క్షేత్రాలన్నీ అనలు నారసింహ క్షేత్రాలే.

ఇక అవగ్రతనిబట్టి ఈ క్షేత్రావస్థాన చరిత్ర యీవిధంగా వుంది. ఈ క్షేత్రానికి సుమారు 20మైళ్ళ దూరంలో అష్టకుర్తి అనే గ్రామం వుండేదట. అందు భూపతి వెంకమ్మ అనే భక్తురాలికి స్వామివారు కలలో కనబడి తాను గుహలో వెంకొన్న వివరం తెల్పి తనకనుదినం అర్చనాదులు జరిగించమనికోరారుట. సదురునారు గ్రామస్థులానందంతో తరలివెళ్ళి గుహలో స్వామివారి మూర్తిని గాంచి ఆనందభరితులై తమగ్రామాన్నే స్వామివారికి కైంకర్యంగా అర్పించారని తెలుస్తుంది ఇప్పటి పూజారులుగూడ తమ పూర్వీకులు వెంకమ్మగారిచే నియమితులైనారని చెబుతారు. ఈగాథ ప్రాయశః స్థానిక కవియైన హరిభట్టు 15వ శతాబ్ది కాలానికన్న పూర్వం అనే చెప్పవచ్చు.

ఈ పవిత్ర క్షేత్రం వెలసినచోటికిసమీపాన్నే అంతరంగా పవిత్రమైనమున్నేరు ప్రవహిస్తుంటుంది. ఇదిమౌద్గల్య మహామునిచే కొనియాడబడింది. దీనియందే తెలంగాణ ప్రాంతంలో ప్రసిద్ధమైన పాకాల చెరువు పాయగూడ కలుస్తుందని పెద్దల వదుకులు. శ్రీ నారసింహుడు వెలసిన యాకొండ ఇప్పటి బమ్మం పట్టణాన్నానుకొని వుండి నీలాలమై అనేక భరియలతో కూడి వుంది. ఈ కొండనుండి చూస్తే పెరుగుతున్న బమ్మం పట్టణ సౌందర్యం నేత్ర పర్వంగా గోచరిస్తుంది. కొండపై గల సహజోద్భవమైన కోనేరు సర్వకాల మందయందు తియ్యని జల సమృద్ధిని గలిగివుంది. ఇది స్వామివారి పాదాతనంచేత ఉద్భవించినట్లు నమ్మపానవున్న పాదలాంఛనం స్ఫురింపజేస్తుంది కొండ ప్రాంతమంతా శిలామయంగా వున్నా, ఈ పుష్కరిణీజలం మాత్రం రెండు గుట్టల మధ్యభాగాన ప్రభవించి, స్వామివారి సేవకు జీవజలాలనిస్తోంది.

అష్టకుర్తి అగ్రహారం నుండి వచ్చే సాంవత్సరికోత్సవంతో స్వామివారికి యిక్కడి పైభాగాన పూజారులు నిత్య దీపధూప నైవేద్యాలను అర్పిస్తున్నారు. బమ్మం కోటలోవున్న చెన్నగోపాల మూర్తి ఆలయం శిథిలం కావడంతో, అక్కడి చెన్నగోపాలస్వామి విగ్రహాన్ని తెచ్చి, ఈ స్వామి వారితోపాటే పూజాదికాలు జరిపిస్తున్నారు.

ఈ ప్రాచీన నారసింహ క్షేత్రం ప్రస్తుతం జీర్ణావస్థలో వున్నదనే చెప్పవచ్చు. ప్రభుత్వ దేవాదాయ, ధర్మాదాయశాఖ వారిస్తున్న గ్రామం ప్రస్తుతావసరాలకు యేంత మాత్రం చాలదు. వైశాఖ శుద్ధ పౌర్ణమినాడు స్వామివారికి కల్యాణోత్సవాలు నేరు నామ మాత్రంగానే దనాభావం కారణంగా జరుగుతున్నాయి. పూర్వంలాగ నిత్య వైభవంగా ఆలయం రూపొందటానికి వలసిన నిధులను ప్రభుత్వంవారు, తిరుపతి దేవస్థానంవంటి సంపన్న దేవాలయ సంస్థలు, వదాన్యులైన వ్యక్తులు యేర్పరచాలి. దూరప్రాంతాల నుండి వచ్చే భక్తులకు వసతి సౌకర్యాలు ప్రస్తుతం యిక్కడ లేవు. కాబట్టి మొక్కుబడులు చెల్లించుకొనే యాత్రికుల వసతి తనువుగా సత్రాల నిర్మాణం జరగాలి. ఈ ప్రాంతం పట్టణానికానుకొని, ఎత్తయిన ప్రాంతంలో వుండటంచేత, దీనిని శక్తిని విహార కేంద్రంగా గూడ రూపొందించవచ్చు. ఈ ఆలయ ప్రాంగణంలో చక్కని వాతావరణ ప్రకృతి పరిసరాలు సమ్మేళనాలలో పరవశించే పరిస్థితులు కలగడానికి ఒక చేద పాఠశాలను ప్రారంభిస్తే యింకా సముచితంగా వుంటుంది.

అనాదిగ విశ్వకల్యాణ కామనకు విశిష్టత నందుకొన్న మన భారతీయ సంస్కృతి యిట్టి క్షేత్రదేవాలయాల పునరుద్ధరణ పైభవాల్లోనే చైతన్య స్ఫోరకమవుతుంది. ఇట్టి వానిని చేపట్టి శ్రీ స్వామివారి కటాక్షి వీక్షణాలనందుకోవడానికి ప్రతివ్యక్తి ప్రతిన బూనవలసే నేటి భారతీయులకు కర్తవ్యం, కర్తవ్యం కావాలి, అన్న,

"ఇతిశం జగతీనాథో నృహరి
స్సురతమ్
పూజన పూజన కాజనమే వహివి
తతుమ్
కుర్వతు కుర్వత్వాత్రిత
జనరక్షణదీక్షిత
స్తంభగిరీశస్వస్మతి సర్వేదరతుః"

"సుచంద్ర"

శ్రీమాన్ కలంశ్రీ

(శీర్షిక తరువాయి)

ఆ పెద్ద మనిషికి నా రచనలు చూపే తీరిక ఎక్కడ ఉంటుంది?" అన్నాడు రవి సందేహంగా.

"మనం ప్రయత్నించడంలో తప్పు లేదుగా. ఆయన చాలా సహృదయుడని విన్నాను. ఆయన చుట్టూ ఎప్పుడూ ఎంతోమంది కవి యువ రచయితలు తిరుగుతుంటారు. నీవు ప్రయత్నించు" అన్నాడు మూర్తి. అప్పటినుంచి గీతోపదేశం చేస్తున్న శ్రీ కృష్ణుడిలాగా.

"అల్లాగే" అన్నాడు రవి.

(2)

మూర్తి సలహా చెప్పినట్లుగానే, ఆ మర్నాడు రవి 'కలంశ్రీ' గారిఇంటికి వెళ్ళాడు. హాలులో చాలా మంది ఉన్నారు. వారితో ఆయన ఇష్టాగోష్ఠి చేస్తున్నారు. వారిలో ఎందరో నవ రచయితలున్నారు.

రవి ఆయనకు నమస్కరించాడు.

ఆయన ఎంతో ఆప్యాయంగా పలకరించి, వచ్చిన పనిని గురించి అడిగాడు రవి అంతమందిలో తాను వచ్చిన పనిని గురించి చెప్పడానికి బిడియపడ్తుంటే లోనికి తీసుకువెళ్ళి గదిలో కూర్చుండపెట్టి, వివరాలన్నీ వివరంగా అడిగాడు.

అనలు మాట్లాడడానికే అవకాశం ఉంటుందా అని అనుమానిస్తూ వచ్చిన రవికి, కలంశ్రీగారు చూపించిన ఆదరం, ఆప్యాయత చూస్తే అమితపోయినంతపని అయింది.

కలంశ్రీగారు రవి రచనలను, చూస్తానని తీసుకున్నారు. వాటిల్లో కొన్ని కొన్ని భాగాలు చదివి "నీవు బాగానే వ్రాస్తూనవచ్చావు. నేను ప్రత్యేకంగా ఉత్తరంవ్రాసి, నీ కథని పత్రికకి పంపిస్తాను. చూస్తుండు. అది నెల తిరక్కుండా అచ్చవుతుంది" అని అంటూంటే రవికి ఏనుగు ఎక్కినంత ఆనందమై ఉక్కిరిబిక్కిరయ్యాడు. ఆయనకు తనరచనలు కొన్ని ఇచ్చి, వెలవతీసుకుని, మూర్తి దగ్గరికి పరుగెత్తాడు.

కలంశ్రీగారు చెప్పినట్లే, నెల రోజులు తిరక్కుండానే, రవిరచన-ఇంతకుముందు తిరిగివచ్చినకథ, పత్రికలో ప్రముఖంగా అచ్చయింది. అయితే రచయితపేరు మాత్రం "కలంశ్రీ" అని ఉంది. రవి నెత్తిన పిడుగుపడినట్లయింది. వెంటనే కలంశ్రీ గారి దగ్గరికి పరుగెత్తుకుని వెళ్ళాడు.

రవిని చూస్తూనే "ఈ పత్రికల వాళ్ళు ఎప్పుడూ ఇంతేనయ్యా. చాలా దౌర్జన్యకారిత్వంగా ప్రవర్తిస్తుంటారు. నా లెటర్ హెడ్‌మీద ఉత్తరంవ్రాసి నీ కథ పంపిస్తే, నాదేనమనుకునేశారు. నేను వ్రాసి నవరణ ఇస్తిస్తాలే. ఈ ఇరవై రూపాయలు ఉంచు అంటూ రెండు పదులు రవిచేతిలో పెట్టి లోనికి వెళ్ళిపోయారు.

రవి మూర్తి దగ్గరికిపోయి, జరిగింది చెప్పుకొని గొల్లుమన్నాడు.

"ఇరవై రూపాయలు నీకివ్వాడా పత్రిక వాళ్ళు కథకి కనీసం అరవై రూపాయలు ఇస్తారు. అంటే తాని సందుకు నీకు ఇరవై వేయించినందుకు ఆయనకి నలభై అన్నమాట. శ్రీమాన్‌కలంశ్రీ ఇటువంటి వాడని మనం ఎప్పుడూ అనుకోలేదు. మనం అన్నా ఎవరూ నమ్మరు కూడా. నీ పేరు లేకపోయినా, కనీసం నీరచన అచ్చయినందుకు సంతోషించు పెట్టలేని తండ్రి కిడ్డిని పెంచకమిచ్చి సంతోషించినట్లు సంతోషించు" అన్నాడు మూర్తి.

ఏమి అనలేక నిర్జీవంగా నవ్వాడు రవి. పత్రికలో ఎప్పుడు అతకాలలో ప్రచురితమైన "కలంశ్రీ" అనే పేరు రచయితల రక్తంతో అచ్చయినట్లు అనిపించింది అతనికి.

వినోదినిదాసి

విద్యార్థులు మహాపురుషులకు మన పరివారాలకు, కార్యకర్తలకు, సంఘ సంస్కర్తలకు, రాజకీయ నాయకులకు, కవులకు కళాకారులకు పుట్టినిల్లయిన వంగ భూమిలో సర్వతోముఖాభివృద్ధికాలకు పైతరం నోచుకొని సమాజపుటట్టడుగు తెగకు చెందిన ఒక నిరుపేద కుటుంబంలో పుట్టి వంగ రంగస్థల మహోత్తుంగ శృంగాన్నధిరోహించి తన కీర్తిపతాకలు దిగ్దిగంతాలకు వ్యాపిస్తూన్న మహోత్తుడాన యిలైజ మూర్తి చిరస్మరణీయంగా నాటక రంగం నుండి విరమించుకొని జగన్నాటక రహస్యాన్వేషణకు శేషజీవితాన్ని అంకితం చేసిన తన్మయచరిత వినోదినిదాసి.

వినోదిని క్రీ. శ. 1868 సంవత్సరంలో 145 కార్నవాలిస్ వీధి, కలకత్తాలో పుట్టింది.

తన కిడ్డకు తండ్రి యెవరన్నది చెప్పలేని తల్లి, అమ్మమ్మ, ఒక సోదరుడు..... ఇదీ వారి కుటుంబం: ఆ అమ్మమ్మ పెట్టుబట్టి అయిదేళ్ళ వయసప్పటికి రెండేళ్లనర్థం పనికిట్టనిశాకత్తెను పెళ్ళిచేసి రాబట్టుకున్న రవంతబంగారం అమ్ముకొని కొన్నాళ్ళు కాలక్షేపంచేయగలిగింది కుటుంబం, తరువాత కొడ్డి కాలానికే ఆ పనివాడు తప్పిపోవడమూ దారి వితంతువు తన బుట్టల్లు చేసుకోవటమూ జరిగిపోయాయి. ఇక మిగిలిన కుటుంబపల్లా వినోదిని, తల్లి,అమ్మమ్మ.

ఆకలానికి అలమటిస్తూనూ ఆకయాంకి ఆత్రయంగా వర్ధిల్లింది వినోదిని. ప్రాథమిక విద్యతోపాటు కొంత ఆంగ్ల భాషా పరిజ్ఞానంగూడ సంపాదించుకొన్నది. ఆమెకు తొమ్మిదేళ్ళ వయస్సొచ్చే నాటికి తరువాతకాలంలో స్టార్ థియేటర్ కళాకారుడిగాగొప్పపేరు తెచ్చుకున్న 'గంగామణి' ఆదే నిరుపేద బస్తీలో నివాస మేర్పరచుకోవటంలో ఆమె అతనివద్దపాటలు నేర్చుకోసాగెను.

మొదటిసారిగా ఆమె తన పన్నెండవ యేట నేషనల్ థియేటర్ రంగస్థలం మీద మహాభారతంలోని ఒకానొక పుట్టం ఆధారంగా రూపొందిన 'శకుంతల' నాటకంలో ద్రౌపది చెలికత్తెగా నటించిన సమయ నటనాకౌశలంలో పిల్లవుడు ప్రముఖ కళాశిల్పుల ప్రశంసలనందుకొనెను. ఆనాటి ప్రముఖ నాటకకర్త గిరీశ్చంద్రమోహన్ ఆమెలోని ప్రతిభను, దీక్షుత్వాన్ని, ఆసక్తిని, శక్తిసామర్థ్యాలను పసిగట్టి నాటక కళాస్థాయిలో ఆమెకు సరియైన శిక్షణ నొసగే కార్యక్రమాన్ని బాధ్యతగా చేపట్టెను. తరువాత కాలంలో ఆమెనిగురించి చెబుతూ యిలా అన్నారాయన.

"నా శిక్షణలో తన కళ పిడ్డకున్న మెరుగుల్ని గురించి చెప్పుకోటం ఆమె వినయం. సజాతికి నేనొసగిన శిక్షణకన్న ఆమెలోని కళాశిక్షుడి. తన నమ్మకీలే వినోదిని సాధించిన కళాపైపుణ్యానికి ముఖ్యంగా దోహదం చేశాయని నా అభిప్రాయం."

ఇరవయి ఆనేళ్ళలవలో రొరిజినల్ వినోదిని పైకం అనుకరణ నటలో పయనించి వుండొచ్చు. కాని ఆమెలోని వినయ గ్రహణ పారీణత, ప్రతిభావ్యుత్పత్తులు. నటించాల్సిన పాత్రల స్వరూప స్వభావాల్ని ఆకళింపుకోగల మేధకు తోడు ఆయా పాత్రల్లో లీనమై పోగల స్వభావము, హావభావ ప్రకటనలో సహజ స్ఫూర్తైకరి ఆమెను అనుకరణా స్థాయి నుండి ఉద్ధరించి, తనదైన ఒక విశిష్టపథము నెన్నుకొనజేసినవి.

గురువుల వద్ద తన శిక్షణ గురించి తన "మెమొరీస్" లో ఆమె యిలా వ్రాసుకున్నది.

"గిరీశ్చంద్రులు అత్యంత శ్రద్ధాభక్తులతో బోధించేవారు. వారిదొక సమగ్ర శిక్షణ బోధన పద్ధతి. మొదట పాత్ర ప్రాధాన్యత వివరించి,ఆ పాత్ర భాగం కంఠస్థం చేయమనేవారు. ఆటుతరువాత తీరికగా శిక్షణ నొసగేవారు. అమృతలాల్‌మిత్రా, అమృతలాల్‌బోస్‌గార్లు కూడా అప్పుడప్పుడు మా యింటికి వచ్చి డేన్స్‌మాస్టర్, మిట్టన్, టైలర్, పోలీ రచనలు, అర్థ్లరంగస్థలంలో ఆరితేరిన నటీమణుల గురించీ చెప్పేవారు. ఒక్కోసారి గిరీశ్‌బాబు అంగ్ల నాటకాలు, కవితలు నుండి కొన్ని భాగాలు వినిపించి, వివరించిస్తూ, అంగిక, వాచికాభినయ రీతుల్ని బోధించేవారు. వారి యీ సుశిక్షణ నన్ను అభినయ కళాభినివేశమునకర్యంత సన్నిహిత మొనర్చినది."

గిరీశ్చంద్రుడు ఆమెకు వ్రాసిన ఒక లేఖలోని యీ క్రింద ఉల్లేఖించిన భాగాన్ని చూస్తే గురువులకు ఆమె పట్ల గల అభిప్రాయమెట్టిదో విశదమౌతుంది.

"జీవితంలో నీవు సాధించినది అమోఘం. నీ నటన వంటిది, చేల హృదయాలను ఆనందపరచినది. అప్పటి తీయమైన నీ ప్రతిభలో, వివిధ నాటకాల్లోని పేర్కొన పాత్రలకు నీవు జన గుర్తించిన ఔచిత్యం అనన్య సామాన్యము. నా శైతన్యలీలలో పైతన్య పాత్రను నీవు పోషించినతీరు ప్రేక్షక హృదయాలను రక్తి ప్రవాహంలో ముంచెత్తింది. అనేక వైష్ణవ భక్తుల జీవితాలలోనూ.. ఇవి అనంతర సాక్ష్యం!"

ఎడ్విన్ అర్నాల్డ్, పాపర్‌లేఫాంబ్, కర్జన్‌అల్కాట్, కిరీటమోహన్ మోహన్, పండిత మథురానాథ్ పరకర్త, జంకిం చంద్రచటర్జీ యిత్యాది ప్రముఖులనేకులు ఆమె నటనకు జోహారులర్పించారు. ఆమె ప్రకర్షన తిలకించి విజయకృష్ణ గోస్వామి తన్మయుడై నృత్యము జేసినట!

బ్రహ్మ సమాజమువారు మరియు విద్యార్థులు మహాపురుషులకు మన పరివారాలకు, కార్యకర్తలకు, సంఘ సంస్కర్తలకు, రాజకీయ నాయకులకు, కవులకు కళాకారులకు పుట్టినిల్లయిన వంగ భూమిలో సర్వతోముఖాభివృద్ధికాలకు పైతరం నోచుకొని సమాజపుటట్టడుగు తెగకు చెందిన ఒక నిరుపేద కుటుంబంలో పుట్టి వంగ రంగస్థల మహోత్తుంగ శృంగాన్నధిరోహించి తన కీర్తిపతాకలు దిగ్దిగంతాలకు వ్యాపిస్తూన్న మహోత్తుడాన యిలైజ మూర్తి చిరస్మరణీయంగా నాటక రంగం నుండి విరమించుకొని జగన్నాటక రహస్యాన్వేషణకు శేషజీవితాన్ని అంకితం చేసిన తన్మయచరిత వినోదినిదాసి.

వినోదిని క్రీ. శ. 1868 సంవత్సరంలో 145 కార్నవాలిస్ వీధి, కలకత్తాలో పుట్టింది.

తన కిడ్డకు తండ్రి యెవరన్నది చెప్పలేని తల్లి, అమ్మమ్మ, ఒక సోదరుడు..... ఇదీ వారి కుటుంబం: ఆ అమ్మమ్మ పెట్టుబట్టి అయిదేళ్ళ వయసప్పటికి రెండేళ్లనర్థం పనికిట్టనిశాకత్తెను పెళ్ళిచేసి రాబట్టుకున్న రవంతబంగారం అమ్ముకొని కొన్నాళ్ళు కాలక్షేపంచేయగలిగింది కుటుంబం, తరువాత కొడ్డి కాలానికే ఆ పనివాడు తప్పిపోవడమూ దారి వితంతువు తన బుట్టల్లు చేసుకోవటమూ జరిగిపోయాయి. ఇక మిగిలిన కుటుంబపల్లా వినోదిని, తల్లి,అమ్మమ్మ.

ఆకలానికి అలమటిస్తూనూ ఆకయాంకి ఆత్రయంగా వర్ధిల్లింది వినోదిని. ప్రాథమిక విద్యతోపాటు కొంత ఆంగ్ల భాషా పరిజ్ఞానంగూడ సంపాదించుకొన్నది. ఆమెకు తొమ్మిదేళ్ళ వయస్సొచ్చే నాటికి తరువాతకాలంలో స్టార్ థియేటర్ కళాకారుడిగాగొప్పపేరు తెచ్చుకున్న 'గంగామణి' ఆదే నిరుపేద బస్తీలో నివాస మేర్పరచుకోవటంలో ఆమె అతనివద్దపాటలు నేర్చుకోసాగెను.

మొదటిసారిగా ఆమె తన పన్నెండవ యేట నేషనల్ థియేటర్ రంగస్థలం మీద మహాభారతంలోని ఒకానొక పుట్టం ఆధారంగా రూపొందిన 'శకుంతల' నాటకంలో ద్రౌపది చెలికత్తెగా నటించిన సమయ నటనాకౌశలంలో పిల్లవుడు ప్రముఖ కళాశిల్పుల ప్రశంసలనందుకొనెను. ఆనాటి ప్రముఖ నాటకకర్త గిరీశ్చంద్రమోహన్ ఆమెలోని ప్రతిభను, దీక్షుత్వాన్ని, ఆసక్తిని, శక్తిసామర్థ్యాలను పసిగట్టి నాటక కళాస్థాయిలో ఆమెకు సరియైన శిక్షణ నొసగే కార్యక్రమాన్ని బాధ్యతగా చేపట్టెను. తరువాత కాలంలో ఆమెనిగురించి చెబుతూ యిలా అన్నారాయన.

"నా శిక్షణలో తన కళ పిడ్డకున్న మెరుగుల్ని గురించి చెప్పుకోటం ఆమె వినయం. నజాతికి నేనొసగిన శిక్షణకన్న ఆమెలోని కళాశిక్షుడి. తన నమ్మకీలే వినోదిని సాధించిన కళాపైపుణ్యానికి ముఖ్యంగా దోహదం చేశాయని నా అభిప్రాయం."

ఇరవయి ఆనేళ్ళలవలో రొరిజినల్ వినోదిని పైకం అనుకరణ నటలో పయనించి వుండొచ్చు. కాని ఆమెలోని వినయ గ్రహణ పారీణత, ప్రతిభావ్యుత్పత్తులు. నటించాల్సిన పాత్రల స్వరూప స్వభావాల్ని ఆకళింపుకోగల మేధకు తోడు ఆయా పాత్రల్లో లీనమై పోగల స్వభావము, హావభావ ప్రకటనలో సహజ స్ఫూర్తైకరి ఆమెను అనుకరణా స్థాయి నుండి ఉద్ధరించి, తనదైన ఒక విశిష్టపథము నెన్నుకొనజేసినవి.

గురువుల వద్ద తన శిక్షణ గురించి తన "మెమొరీస్" లో ఆమె యిలా వ్రాసుకున్నది.

"గిరీశ్చంద్రులు అత్యంత శ్రద్ధాభక్తులతో బోధించేవారు. వారిదొక సమగ్ర శిక్షణ బోధన పద్ధతి. మొదట పాత్ర ప్రాధాన్యత వివరించి,ఆ పాత్ర భాగం కంఠస్థం చేయమనేవారు. ఆటుతరువాత తీరికగా శిక్షణ నొసగేవారు. అమృతలాల్‌మిత్రా, అమృతలాల్‌బోస్‌గార్లు కూడా అప్పుడప్పుడు మా యింటికి వచ్చి డేన్స్‌మాస్టర్, మిట్టన్, టైలర్, పోలీ రచనలు, ఆంగ్ల రంగస్థలంలో ఆరితేరిన నటీమణుల గురించీ చెప్పేవారు. ఒక్కోసారి గిరీశ్‌బాబు ఆంగ్ల నాటకాలు, కవితలు నుండి కొన్ని భాగాలు వినిపించి, వివరించిస్తూ, అంగిక, వాచికాభినయ రీతుల్ని బోధించేవారు. వారి యీ సుశిక్షణ నన్ను అభినయ కళాభినివేశమునకర్యంత సన్నిహిత మొనర్చినది."

గిరీశ్చంద్రుడు ఆమెకు వ్రాసిన ఒక లేఖలోని యీ క్రింద ఉల్లేఖించిన భాగాన్ని చూస్తే గురువులకు ఆమె పట్ల గల అభిప్రాయమెట్టిదో విశదమౌతుంది.

"జీవితంలో నీవు సాధించినది అమోఘం. నీ నటన వంటిది, చేల హృదయాలను ఆనందపరచినది. అప్పటి తీయమైన నీ ప్రతిభలో, వివిధ నాటకాల్లోని పేర్కొన పాత్రలకు నీవు జన గుర్తించిన ఔచిత్యం అనన్య సామాన్యము. నా శైతన్యలీలలో పైతన్య పాత్రను నీవు పోషించినతీరు ప్రేక్షక హృదయాలను రక్తి ప్రవాహంలో ముంచెత్తింది. అనేక వైష్ణవ భక్తుల జీవితాలలోనూ.. ఇవి అనంతర సాక్ష్యం!"

ఎడ్విన్ అర్నాల్డ్, పాపర్‌లేఫాంబ్, కర్జన్‌అల్కాట్, కిరీటమోహన్ మోహన్, పండిత మథురానాథ్ పరకర్త, జంకిం చంద్రచటర్జీ యిత్యాది ప్రముఖులనేకులు ఆమె నటనకు జోహారులర్పించారు. ఆమె ప్రకర్షన తిలకించి విజయకృష్ణ గోస్వామి తన్మయుడై నృత్యము జేసినట!

బ్రహ్మ సమాజమువారు మరియు విద్యార్థులు మహాపురుషులకు మన పరివారాలకు, కార్యకర్తలకు, సంఘ సంస్కర్తలకు, రాజకీయ నాయకులకు, కవులకు కళాకారులకు పుట్టినిల్లయిన వంగ భూమిలో సర్వతోముఖాభివృద్ధికాలకు పైతరం నోచుకొని సమాజపుటట్టడుగు తెగకు చెందిన ఒక నిరుపేద కుటుంబంలో పుట్టి వంగ రంగస్థల మహోత్తుంగ శృంగాన్నధిరోహించి తన కీర్తిపతాకలు దిగ్దిగంతాలకు వ్యాపిస్తూన్న మహోత్తుడాన యిలైజ మూర్తి చిరస్మరణీయంగా నాటక రంగం నుండి విరమించుకొని జగన్నాటక రహస్యాన్వేషణకు శేషజీవితాన్ని అంకితం చేసిన తన్మయచరిత వినోదినిదాసి.

వినోదిని క్రీ. శ. 1868 సంవత్సరంలో 145 కార్నవాలిస్ వీధి, కలకత్తాలో పుట్టింది.

తన కిడ్డకు తండ్రి యెవరన్నది చెప్పలేని తల్లి, అమ్మమ్మ, ఒక సోదరుడు..... ఇదీ వారి కుటుంబం: ఆ అమ్మమ్మ పెట్టుబట్టి అయిదేళ్ళ వయసప్పటికి రెండేళ్లనర్థం పనికిట్టనిశాకత్తెను పెళ్ళిచేసి రాబట్టుకున్న రవంతబంగారం అమ్ముకొని కొన్నాళ్ళు కాలక్షేపంచేయగలిగింది కుటుంబం, తరువాత కొడ్డి కాలానికే ఆ పనివాడు తప్పిపోవడమూ దారి వితంతువు తన బుట్టల్లు చేసుకోవటమూ జరిగిపోయాయి. ఇక మిగిలిన కుటుంబపల్లా వినోదిని, తల్లి,అమ్మమ్మ.

ఆకలానికి అలమటిస్తూనూ ఆకయాంకి ఆత్రయంగా వర్ధిల్లింది వినోదిని. ప్రాథమిక విద్యతోపాటు కొంత ఆంగ్ల భాషా పరిజ్ఞానంగూడ సంపాదించుకొన్నది. ఆమెకు తొమ్మిదేళ్ళ వయస్సొచ్చే నాటికి తరువాతకాలంలో స్టార్ థియేటర్ కళాకారుడిగాగొప్పపేరు తెచ్చుకున్న 'గంగామణి' ఆదే నిరుపేద బస్తీలో నివాస మేర్పరచుకోవటంలో ఆమె అతనివద్దపాటలు నేర్చుకోసాగెను.

మొదటిసారిగా ఆమె తన పన్నెండవ యేట నేషనల్ థియేటర్ రంగస్థలం మీద మహాభారతంలోని ఒకానొక పుట్టం ఆధారంగా రూపొందిన 'శకుంతల' నాటకంలో ద్రౌపది చెలికత్తెగా నటించిన సమయ నటనాకౌశలంలో పిల్లవుడు ప్రముఖ కళాశిల్పుల ప్రశంసలనందుకొనెను. ఆనాటి ప్రముఖ నాటకకర్త గిరీశ్చంద్రమోహన్ ఆమెలోని ప్రతిభను, దీక్షుత్వాన్ని, ఆసక్తిని, శక్తిసామర్థ్యాలను పసిగట్టి నాటక కళాస్థాయిలో ఆమెకు సరియైన శిక్షణ నొసగే కార్యక్రమాన్ని బాధ్యతగా చేపట్టెను. తరువాత కాలంలో ఆమెనిగురించి చెబుతూ యిలా అన్నారాయన.

"నా శిక్షణలో తన కళ పిడ్డకున్న మెరుగుల్ని గురించి చెప్పుకోటం ఆమె వినయం. నజాతికి నేనొసగిన శిక్షణకన్న ఆమెలోని కళాశిక్షుడి. తన నమ్మకీలే వినోదిని సాధించిన కళాపైపుణ్యానికి ముఖ్యంగా దోహదం చేశాయని నా అభిప్రాయం."

ఇరవయి ఆనేళ్ళలవలో రొరిజినల్ వినోదిని పైకం అనుకరణ నటలో పయనించి వుండొచ్చు. కాని ఆమెలోని వినయ గ్రహణ పారీణత, ప్రతిభావ్యుత్పత్తులు. నటించాల్సిన పాత్రల స్వరూప స్వభావాల్ని ఆకళింపుకోగల మేధకు తోడు ఆయా పాత్రల్లో లీనమై పోగల స్వభావము, హావభావ ప్రకటనలో సహజ స్ఫూర్తైకరి ఆమెను అనుకరణా స్థాయి నుండి ఉద్ధరించి, తనదైన ఒక విశిష్టపథము నెన్నుకొనజేసినవి.

గురువుల వద్ద తన శిక్షణ గురించి తన "మెమొరీస్" లో ఆమె యిలా వ్రాసుకున్నది.

"గిరీశ్చంద్రులు అత్యంత శ్రద్ధాభక్తులతో బోధించేవారు. వారిదొక సమగ్ర శిక్షణ బోధన పద్ధతి. మొదట పాత్ర ప్రాధాన్యత వివరించి,ఆ పాత్ర భాగం కంఠస్థం చేయమనేవారు. ఆటుతరువాత తీరికగా శిక్షణ నొసగేవారు. అమృతలాల్‌మిత్రా, అమృతలాల్‌బోస్‌గార్లు కూడా అప్పుడప్పుడు మా యింటికి వచ్చి డేన్స్‌మాస్టర్, మిట్టన్, టైలర్, పోలీ రచనలు, ఆంగ్ల రంగస్థలంలో ఆరితేరిన నటీమణుల గురించీ చెప్పేవారు. ఒక్కోసారి గిరీశ్‌బాబు ఆంగ్ల నాటకాలు, కవితలు నుండి కొన్ని భాగాలు వినిపించి, వివరించిస్తూ, అంగిక, వాచికాభినయ రీతుల్ని బోధించేవారు. వారి యీ సుశిక్షణ నన్ను అభినయ కళాభినివేశమునకర్యంత సన్నిహిత మొనర్చినది."

గిరీశ్చంద్రుడు ఆమెకు వ్రాసిన ఒక లేఖలోని యీ క్రింద ఉల్లేఖించిన భాగాన్ని చూస్తే గురువులకు ఆమె పట్ల గల అభిప్రాయమెట్టిదో విశదమౌతుంది.

"జీవితంలో నీవు సాధించినది అమోఘం. నీ నటన వంటిది, చేల హృదయాలను ఆనందపరచినది. అప్పటి తీయమైన నీ ప్రతిభలో, వివిధ నాటకాల్లోని పేర్కొన పాత్రలకు నీవు జన గుర్తించిన ఔచిత్యం అనన్య సామాన్యము. నా శైతన్యలీలలో పైతన్య పాత్రను నీవు పోషించినతీరు ప్రేక్షక హృదయాలను రక్తి ప్రవాహంలో ముంచెత్తింది. అనేక వైష్ణవ భక్తుల జీవితాలలోనూ.. ఇవి అనంతర సాక్ష్యం!"

ఎడ్విన్ అర్నాల్డ్, పాపర్‌లేఫాంబ్, కర్జన్‌అల్కాట్, కిరీటమోహన్ మోహన్, పండిత మథురానాథ్ పరకర్త, జంకిం చంద్రచటర్జీ యిత్యాది ప్రముఖులనేకులు ఆమె నటనకు జోహారులర్పించారు. ఆమె ప్రకర్షన తిలకించి విజయకృష్ణ గోస్వామి తన్మయుడై నృత్యము జేసినట!

బ్రహ్మ సమాజమువారు మరియు విద్యార్థులు మహాపురుషులకు మన పరివారాలకు, కార్యకర్తలకు, సంఘ సంస్కర్తలకు, రాజకీయ నాయకులకు, కవ